# భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

# కేంద్ర కమిటీ

**పత్రికా విజ్ఞప్తి**

**27 అక్టోబర్, 2022**

## కామ్రేడ్ ఆండ్రీ వోగియాజోలౌకు రెడ్ సెల్యూట్స్!

సీపీజీ(ఎం-ఎల్) కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఆండ్రీ వోగియాజోలౌ అమరత్వం గురించి తెలిసి తీవ్ర వ్యాకులతకు గురి అయ్యాం. పార్టీ కేంద్ర కమిటీకి, క్యాడర్ లకు, కామ్రేడ్ ఆండ్రీ జీవిత సహచరి కామ్రేడ్ రెనాకు, కూతురు డిమిట్రాకూ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ గాఢమైన సంతాపాన్ని తెలియజేస్తున్నది.

ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ బలహీనపడుతూ ప్రపంచ కార్మికవర్గ ఉద్యమం వెల్లువెత్తే తరుణంలో కామ్రేడ్ ఆండ్రీ మనలను విడిచి వెళ్లిపోయారు. ప్రపంచంలో అనేక ప్రాంతాలలో కార్మికవర్గ పోరాటాలు పెల్లుబుకుతున్నాయి. అంతర్జాతీయ సంస్థ ఏర్పాటు దిశగా కమ్యూనిస్టు పార్టీలు సమీకృతం అవుతున్నాయి. కామ్రేడ్ ఆండ్రీ బతికి ఉంటే, మాలెమా సిద్ధాంతం, ఆచరణ అనుభవాలలో ఆయనకు ఉన్న అపారమైన అవగాహనతో తప్పకుండా ఈ క్రమంలో కీలక పాత్ర వహించి ఉండేవారు.

సీపీజీ(ఎం-ఎల్) కేంద్ర కమిటీ ఇచ్చిన ప్రకటన ద్వారా ఆయన జీవితం గురించి తెలుసుకున్నాం. సాగుతున్న ప్రపంచ విప్లవోద్యమంలో క్యాడర్ లందరికీ ఆయన ఒక ఆదర్శవంతమైన విప్లవకారుడు. ఆయన మిలిటెన్సీ, ధైర్యం, అవగాహనా విప్లవ మార్గాన్ని ప్రకాశవంతం చేస్తూనే, యావత్తు క్యాడర్ లకూ ప్రేరణను అందిస్తూనే ఉంటాయి.

పార్టీ సీసీ ప్రకటన పేర్కొన్నట్టుగానే, ఆయన మహత్తర విప్లవ కృషిని ఒక్క ప్రకటన ద్వారా వివరించడం సాధ్యం కాదు. ఆయన జీవిత వివరాలను తెలుసుకోవడం కోసం మేం ఆత్రంగా ఎదురుచూస్తుంటాం.

**అంతర్జాతీయ కార్మికవర్గ సంఘీభావాన్ని ఎత్తిపడదాం!**

**ప్రపంచ కార్మికవర్గ పోరాటాలను బలోపేతం చేసేందుకు కృషి చేద్దాం!**

Abhay

**అభయ్**

**అధికార ప్రతినిధి,**

**కేంద్ర కమిటీ**